క్లుప్తంగా

సంఘం అభివృద్ధికి సహకరించాలి



మహాముత్తారం: సంఘం అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ సహకరించాలని ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం చైర్మన్ సోమశాంతకుమార్ అన్నారు. బుధవారం స్థానిక సంఘం కార్యాలయంలో చైర్మన్ ఆధ్వర్యంలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పెట్రోల్‌పంప్ నిర్మాణం కోసం భూసేకరణ చేయాలని తీర్మానించారు. అనంతరం అర్హులైన రైతులకు రుణాలు మంజూరు చేయాలని తీర్మానం చేశారు. కార్యక్రమంలో డైరెక్టర్లు రాజయ్య, కొడపర్తి శ్రీశైలం, ఊకంటి జయపాల్‌రెడ్డి, కంపె రాజయ్య, అజ్మీరా సుజాత, సోదారి మల్లమ్మ, సీఈఓ మార్క శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు,

పరామర్శ



టేకుమట్ల(రేగొండ): రేగొండకు చెందిన సాదనపెల్లి శంకరయ్య, గజ్జల సాంబయ్యలు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను బుధవారం కాంగ్రెస్ పార్టీ నియోజక వర్గ ఇన్‌చార్జ్ గండ్ర సత్యనారాయణరావు పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అనంతరం వారి కుటుంబాలకు అండగా ఉంటానని భరోసా కల్పించారు. ఆయన వెంట మండల అధ్యక్షులు ఇప్పకాయల నర్సయ్య, గండి తిరుపతి, బానోతు రవీందర్, ఏనుగు రవీందర్‌రెడ్డి, రొంటాల సదయ్య, తదితరులు ఉన్నారు.

విరాళాలు బాధితులకు అందించాలి

భూపాలపల్లి రూరల్: మోరంచపల్లి బాధితులను ఆదుకోవడానికి రెండు నెలల క్రితం సింగరేణి, వివిధ ఉద్యోగుల సంఘాల ఆధ్వర్యంలో మోరంచపల్లి వరద బాధితుల కోసం ఇచ్చిన నిధులను అధికారులు బాధితులకు అందించి ఆదుకోవాలని బీజేపీ వరంగల్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ చాడ రఘునాథరెడ్డి అధికారులకు బుధవారం విజ్ఞప్తి చేశారు. వరద బాధితులను ఆదుకోవడంలో విఫలమైన ప్రభుత్వం కనీసం దాతలు ఇచ్చిన నిధులను కూడా గ్రామస్తులకు ఇవ్వకుండా తాత్సారం చేయడం సరికాదన్నారు. ప్రజాప్రతినిధులు , అధికారులు స్పందించి ఆ నిధులను త్వరగా బాధితులకు అందించాలని కోరారు. లేదంటే గ్రామస్తులతో కలిసి ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు.

ఆత్మీయత సొసైటీ ఆధ్వర్యంలో అన్నదానం



భూపాలపల్లి రూరల్: ఆత్మీయత సేవా సొసైటీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని స్థానిక హనుమాన్ గుడి ప్రక్కన నివాసం ఉంటున్న వలస కూలీలకు, నిరుపేద కుటుంబాలకు అన్నదానం చేశారు. అన్నదానానికి సహకరించిన దాతలకు ఆత్మీయత సేవా సొసైటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. సొసైటీ అధ్యక్షుడు బయ్యన మహేందర్, సభ్యులు పఠాన్ షాకీర్, క్రాంతికుమార్, కిరణ్‌లు పాల్గొన్నారు.

గుడుంబా స్వాధీనం



మహదేవపూర్: మండలంలోని అంబట్‌పల్లి వద్ద మేడిగడ్డ బ్యారేజి అంతరాష్ట్ర చెక్‌పోస్టు వద్ద బుధవారం గుడుంబాను పట్టుకున్నట్లు ఎస్సై రాజ్‌కుమార్ తెలిపారు. మహారాష్ట్ర గడ్చిరోలి జిల్లా నడికూడ గ్రామానికి చెందిన జనగాం సమ్మయ్యను గుడుంబా తరలిస్తుండగా అదుపులోకి తీసుకోని 15 లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకొని అతడిపై కేసు నమోదు చేసినట్లు వెల్లడంచారు.

ఎక్సైజ్ దాడులు

కాళేశ్వరం: కాళేశ్వరంలోని గణేష్ నిమజ్జనం సందర్భంగా బెల్టుషాపులపై ఎక్సైజ్ అధి కారులు దాడులు చేశారు.బుధవారం షాపుల్లో అక్రమంగా నిల్వ ఉంచిన మద్యాన్ని సీజ్ చేశా రు. పలువురిపై కేసు నమోదు చేసినట్లు తెలిసింది.

గణపురం : వినాయకుడి ఊరేగింపులో కోలాటం ఆడుతున్న మహిళలు



మహదేవపూర్ : ఊరేగింపులో నృత్యం చేస్తున్న బాలికలు



కాళేశ్వరం : త్రివేణి సంగమ గోదావరిలో నిమజ్జనం చేస్తున్న యూత్ సభ్యులు



ఉండ్రాళ్లయ్య..ఉంటామయ్య

వినాయక నిమజ్జనం సందర్భంగా ఆయా మండలాల్లోని గ్రామాల్లో వినాయక నిమజ్జనం చేశారు. నవరాత్రులు పూజలు అందుకున్న గణేశులను బుధవారం నదులు, చెరువుల్లో నిమజ్జనం చేశారు. అంతకు ముందు వినాయకుడు వద్ద పూజలందుకున్న లడ్డూను వేలం పాట వేసి లడ్డును దక్కించుకున్నారు. గణనాథులను మహిళలు కోలాటలతో ఊరేగింపుగా తీసుకెళ్లారు. నవరాత్రి ఉత్సవాలు చివరి రోజు కావడంతో మండపాల వద్ద అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఎస్సైల ఆధ్వర్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా చెరువుల వద్ద పోలీసుల బందోబస్తు ఏర్పాటు చేశారు. కార్యక్రమాల్లో ఉత్సవ కమిటీ సభ్యులు, ప్రజలు, మహిళలు పాల్గొన్నారు.

– సాక్షి నెట్‌వర్క్



కాళేశ్వరం : గోదావరిలో వినాయక విగ్రహాన్ని నిమజ్జనం చేస్తున్న భక్తులు



భూపాలపల్లి అర్బన్: ధర్మవాహిని గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో భక్తులను సన్మానిస్తున్నగండ్ర



భూపాలపల్లి అర్బన్ : మంగళహారతులలో వినాయకుడిని సాగనంపుతున్న భక్తులు



కాటారం : వినాయకుడిని నిమజ్జనానికి తరలిస్తున్న భక్తులు



టేకుమట్ల : అంబేద్కర్ యూత్ కమిటీ ఆధ్వర్యంలో...



చిట్యాల : చలివాగు వద్ద పర్యవేక్షిస్తున్న ఎస్సై రమేశ్



టేకుమట్ల : నిమజ్జనానికి తరలుతున్న గణేశుడు



మల్హర్: తాడిచర్లలో గణపతిని నిమజ్జనానికి తరలిస్తున్న కమిటీ సభ్యులు



కాళేశ్వరం : నిమజ్జనానికి ముందు గోదావరి వద్ద ప్రత్యేక పూజలు చేస్తున్న భక్తులు

మహాముత్తారం చేరిన ప్రజా ఆశీర్వాద యాత్ర

మహాముత్తారం: మంథని నియోజకవర్గ బీఆర్‌ఎస్ అభ్యర్థి పెద్దపల్లి జెడ్పీచైర్మన్ పుట్ట మధు చేపట్టిన ప్రజా ఆశీర్వాదయాత్ర మూడో రోజు బుధవారం మండలంలోని కొర్లకుంటకు చేరుకుంది. భూపాలపల్లి జెడ్పీచైర్మన్ జక్కు శ్రీహర్షినితో కలిసి చేపడుతున్న ఈ యాత్రకు మండలంలోని బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు మంగళహారతులతో ఘన స్వాగతం పలికారు. అనంతరం కొర్లకుంట ప్రధాన కూడలిలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఏర్పడ్డ తర్వాతనే కేసీఆర్ ప్రభుత్వం కులమాతాలకతీతంగా సముచిత స్థానం కల్పించిందని అన్నారు. మళ్లీ వచ్చేది కేసీఆర్ ప్రభుత్వమేనని తనను ఆశీర్వదించి అసెంబ్లీకి పంపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల ఆధ్యక్షుడు కల్వచర్ల రాజు, రైతు బంధు అధ్యక్షుడు రాము, మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ములుగులో గులాబీ జెండా ఎగరడం తథ్యం



మండల కేంద్రంలో ప్రధాన రహదారిపై నినాదాలు చేస్తున్న మెట్టు శ్రీనివాస్, కార్యకర్తలు

● ఆర్‌అండ్‌బీ సంస్థ చైర్మన్ శ్రీనివాస్

కన్నాయిగూడెం: రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో ములుగులో నియోజకవర్గంలో గులాబీ జెండా ఎగరడం ఖాయమని ఆర్‌అండ్‌బీ శాఖ సంస్థ చైర్మన్, మూడు మండలాల ఇన్‌చార్జ్ మెట్టు శ్రీనివాస్ అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు సుబ్బుల సమ్మయ్య అధ్యక్షతన విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశం నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిథిగా శ్రీనివాస్, ములుగు జిల్లా రైతుబంధు సమితి అధ్యక్షుడు పల్లా బుచ్చయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని రాబోయే ఎన్నికల్లో ములుగు అభ్యర్థి బడే నాగజ్యోతి భారీ మెజార్టీతో గెలుపించుకోవాలన్నారు. కార్యక్రమంలో తుమ్మమల్లారెడ్డి, పూజారి సత్యనా రాయణ, ఆలం రాంబాబు, చిలుముల రాంబాబు, కావిరి చిన్ని కృష్ణ, గ్రామ కమిటీ అధ్యక్షుడు సు నార్కని సుధాకర్, నర్సింహారావు, నాగమల్లయ్య, వెంకటయ్య, రాంబాబు, సమ్మయ్య పాల్గొన్నారు.

మళ్లీ బీఆర్‌ఎస్‌లోకి గోపాల్‌రెడ్డి

ఎస్ఎస్ తాడ్వాయి : మండలంలోని బయ్యక్కపేటకు చెందిన సీనియర్ నాయకుడు పత్తి గోపాల్‌రెడ్డి తిరిగి బీఆర్‌ఎస్ గూటికే చేరారు. వారం క్రితం బీఆర్‌ఎస్ నుంచి బీజేపీలో చేరిన గోపాల్‌రెడ్డి మళ్లీ నిర్ణయాన్ని మార్చుకొని జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మణ్‌రావు అధ్వర్యంలో బుధవారం బీఆర్‌ఎస్‌లో చేరాడు. ఆయనకు లక్ష్మణ్‌రావు గులాబీ కండువా కప్పి పార్టీలోకి అహ్వానించారు. గోపాల్‌రెడ్డి మాట్లాడుతూ తాను రాజకీయంలోకి వచ్చిన నాటి నుంచి బీఆర్‌ఎస్‌లోనే పనిచేస్తున్నానని, తన తొందర పాటు నిర్ణయంతో పార్టీ మారానన్నారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

భక్తులందరికీ శుభాలు కలగాలి

ఎస్ఎస్ తాడ్వాయి : భక్తులందరికీ గణేషుని శుభాలు కలగాలని తహసీల్దార్ కోట రవీందర్ అన్నారు. బుధవారం స్థానిక వినాయకుని మండపం వద్ద నవతరం యూత్ అధ్వర్యంలో లడ్డు లక్కీ డ్రాకు తహసీల్దార్, సర్పంచ్ ఇర్ప సునీల్ ముఖ్య అతిథిగా హాజరై డ్రా తీశారు. ఈ డ్రాలో మండల కేంద్రంలోని జూనియర్ కళాశాలకు చెందిన అధ్యాపకుడు రాజుకు 9 కేజీల గెలుపొందగా, రెండవ బహుమతిగా మూడు తులాల వెండి విగ్రహం తాడ్వాయికి చెందిన కొత్తపేట శ్రీరాములకు లభించింది. లడ్డు, వెండి విగ్రహాలను తహసీల్దార్ చేతుల మీదుగా అందించారు. కార్యక్రమంలో యూత్ సభ్యులు గంట మనోజ్‌రెడ్డి, తాటి దిలీప్, గట్టు వంశీ, గట్టు భరత్, విజయ్, సరోజ్‌రెడ్డి, నాగిరెడ్డి, కోట రినిత్‌కుమార్ పాల్గొన్నారు.

ఘనంగా భగత్ సింగ్ జయంతి వేడుకలు

వెంకటాపురం(కె) : మండల కేంద్రంలో భగత్ సింగ్ జయంతి వేడుకలను బుధవారం డీవైఎఫ్ఐ మండల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా భగత్ సింగ్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన సభలో డీవైఎఫ్ఐ మండల కార్యదర్శి గుండమల్ల సాగర్ మాట్లాడుతూ భగత్ సింగ్ స్ఫూర్తితో యువత ఉద్యమించాలని అన్నారు. కార్యక్రమంలో నాయకులు కొండగొర్ల సంజు, కాట గోవర్ధన్, గుమ్మడి చంటి, మల్లిఖార్జున్ తదితరులు ఉన్నారు.

ఘనంగా సాయిబాబా జయంతి

ఏటూరునాగారం: మండల కేంద్రంలోని షిర్డీసాయి బాబా ఆలయంలో బాబా జయంతి వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. ఆలయంలో సాయి బాబా ఉత్సవ విగ్రహానికి అర్చకులు సుదర్శనస్వామి పంచామృత అభిషేకాలు, పుష్పార్చనలను నిర్వహించారు. కాగడ హారతి, మహా అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు.

శ్రీధర్‌బాబు హయాంలోనే అభివృద్ధి



మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

మల్హర్: ఏఐసీసీ కార్యదర్శి, మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు హయాంలోనే మంథని నియోజకవర్గంలో అభివృద్ధి జరిగిందని మండల కాంగ్రెస్ నాయకులు అన్నారు. మండలంలోని తాడిచర్ల సెంటర్‌లో పార్టీ మండల అధ్యక్షుడు బడితెల రాజయ్య ఆధ్వర్యంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ప్రజా ఆశీర్వాద యాత్రలో భాగంగా బీఆర్‌ఎస్ అభ్యర్థి, పెద్దపల్లి జెడ్పీచైర్మన్ పుట్ట మధు శ్రీధర్‌పై చేసిన అసత్యపు ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ చింతలపల్లి మల్హల్‌రావు, జెడ్పీటీసీ అయిత కొమల రాజిరెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు బడితెల రాజయ్య, ఎస్సీసెల్ జిల్లా అధ్యక్షుడు దండు రమేష్, మహిళ మండల అధ్యక్షురాలు కొండ రాజమ్మ, తాడిచర్ల గ్రామ శాఖ అధ్యక్షుడు చంద్రయ్య, మండల యూత్ అధ్యక్షుడు గడ్డం క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

ఏర్పాట్లను పరిశీలించిన డీఎస్పీ



ఏర్పాట్లను పరిశీలిస్తున్న డీఎస్పీ రాములు

గణపురం: వినాయకుడి నిమజ్జనం కోసం ఏర్పాటు చేసిన పరిసర ప్రాంతాలను డిఎస్పీ రాములు బుధవారం పరిశీలించారు. గణపసముంద్రం చెరు వు వద్ద జరుగుతున్న నిమజ్జన కార్యక్రమాన్ని ఆయన పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. నిమజ్జనం కోసం భారీ క్రేన్ తో పాటు సింగరేణి రెస్క్యూటీమ్ ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఆయన వెంట ఎస్సై మచ్చ సాంబమూర్తి తదితరులు ఉన్నారు.

ఘనంగా కొండా లక్ష్మణ్ జయంతి



భూపాలపల్లి రూరల్ : మాట్లాడుతున్న బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధికారిణి శైలజ



టేకుమట్ల : లక్ష్మణ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న నాయకులు



మల్హర్ : కొండా లక్ష్మణ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న అధ్యాపకులు

భూపాలపల్లి రూరల్: కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు బీసీ సంక్షేమశాఖ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం కాన్ఫరెన్స్ హాల్‌లో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి బీసీ సంక్షేమ శాఖ జిల్లా అధికారిణి శైలజ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ముందుగా బాపూజీ చిత్రపటానికి పూలమాలవేసి జ్యోతి ప్రజ్వలన చేసి అనంతరం మాట్లాడారు. కొండా లక్ష్మణ్ స్వాతంత్రోద్యమంలో నిరంకుశ వ్యతిరేక ఉద్యమంలో చురుకుగా పాల్గొన్నారన్నారు. ఆయన రాష్ట్ర ప్రజలకు చేసిన సేవల గురించి వివరించారు. కార్యక్రమంలో పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షులు గోనె భాస్కర్, బీసీ సంఘం నాయకులు నాని, పట్టణ అధ్యక్షుడు కుమారస్వామి, గౌరవ అధ్యక్షుడు భాగవతం బిక్షపతి, సంఘం నాయకులు క్యాతం సతీష్, అడ్డగట్ల శ్రీధర్, వీరస్వామి తదితర నాయకులు పాల్గొన్నారు

టేకుమట్ల : తెలంగాణ ఉద్యమంలో ముందుండి పోరాడిన వ్యక్తి కొండా లక్ష్మణ్ బాపుజీ అని, ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ కొనసాగించాలని పద్మశాలీ సంఘం మండల అధ్యక్షుడు వంగ నరేష్ అన్నారు. మండల కేంద్రంలో బుధవారం కొండ లక్ష్మణ్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి, కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో డీసీసీ చేనేత విభాగం అధ్యక్షులు ఆడెపు సంపత్, రంజిత్, అడిచర్ల బలరాం, ఓదెలు, రాజయ్య, బిక్షపతి, మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

రేగొండలో....

మండలంలోని రామన్నగూడెంతండా ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు కామిడి సతీష్‌రెడ్డి ఆధ్వర్యంలో కొండా లక్ష్మన్ బాపూజీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి, కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు కుసుమ వెంకన్న, సర్పంచ్ బిక్యానాయక్, విద్యార్థులు పాల్గొన్నారు.

మల్హర్: మండల కేంద్రంలోని తాడిచర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతిని బుధవారం ఘనంగా నిర్వహించారు. అధ్యాపక బృందం, విద్యార్థులు బాపూజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లలర్పించారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన కాల్వపల్లి సర్పంచ్



కాంగ్రెస్ పార్టీలో చేరిన సర్పంచ్ అరుణ సంపత్‌రెడ్డి

ఎస్ఎస్ తాడ్వాయి : మండలంలోని కాల్వపల్లి గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ సర్పంచ్ మాదిరెడ్డి అరుణ సంపత్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరారు. బుధవారం జిల్లా కేంద్రంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ జాతీయ మహిళా కార్యదర్శి, ఎమ్మెల్యే సీతక్క వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి అహ్వానించారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీతోనే అన్ని విధాలుగా అభివృద్ధి సాధ్యమని, కాంగ్రెస్ పార్టీకి ప్రజా అదరణ పెరుగుతుందన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు రాజేందర్‌గౌడ్, తాడ్వాయి బీసీ సెల్ మండల అధ్యక్షుడు, పీఏసీఎస్ డైరెక్టర్ యాశాడపు మల్లయ్య, ఎస్సీ సెల్ మండల ఉపాధ్యక్షుడు పురుషోత్తం నారాయణ, జిల్లా నాయకులు నర్సింహులు, ఓదెలు, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

సంఘం అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక



మాట్లాడుతున్న చైర్మన్ చల్ల నారాయణరెడ్డి

కాటారం: ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికతో ముందుకెళ్తున్నట్లు చైర్మన్ చల్ల నారాయణరెడ్డి తెలిపారు. స్థానిక పీఏసీఎస్ కార్యాలయంలో బుధవారం సంఘం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. సంఘం లావాదేవీలు, రుణాల మంజూరు, రికవరీ తదితర అంశాలను సీఈఓ ఎడ్ల సతీశ్‌కుమార్ చదివి వినిపించారు. సంఘం ఆధ్వర్యంలో చేపట్టబోయే అభివృద్ధి పనులపై చర్చించి తీర్మానాలు చేశారు. రుణాల మంజూరు, రికవరీ విషయంలో పకడ్బందీగా ముందుకెళ్లాలని, రుణగ్రస్తుల నుంచి రుణాలు రికవరీ చేసి కొత్త లోన్లు మంజూరుకు చర్యలు చేపట్టాలని పీఏసీఎస్ అధికారులను పాలకవర్గం ఆదేశించింది. కార్యక్రమంలో వైస్ చైర్మన్ దబ్బెట స్వామి, డీసీఓ ఆడిటర్ రాధిక, కేడీసీసీ సూపర్‌వైజర్ రాజిరెడ్డి, ఎంపీటీసీ జాడి మహేశ్వరీ, డైరెక్టర్లు అజయ్‌కుమార్, రాజునాయక్, కృష్ణవేణి, బాసాని హిమాకర్, రైతులు, పీఏసీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

సస్పెండ్ చేయడం అన్యాయం

చిట్యాల: కాంగ్రెస్ పార్టీ నుంచి సస్పెండ్ చేయడం అన్యాయమని, నాయకులు చేస్తున్న ఆరోపణలు అవాస్తవం అని నేను ఏ పార్టీకి ఇప్పటి వరకు కోవర్టును కాదని మండలంలోని లక్ష్మీపూర్ తండ గ్రామానికి చెందిన బానోత్ శ్రీనివాస్ నాయక్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ మండల కాంగ్రెస్‌లో ఇద్దరు లేదా ముగ్గురిలో నేను ఒక్కడిగా కష్టపడి పని చేశానని అయినా గుర్తింపు లేదన్నారు. కాంగ్రెస్ నాయకులు చేసిన ఆరోపణలో అవాస్తవం అని అన్నారు. నేను ఒక గిరిజన కులానికి చెందిన వాడినని నన్ను ఈ రకంగా ఇబ్బందులకు గురిచేస్తూ ఆరోణలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల వేసిన జిల్లా కమిటీలో పాత కాంగ్రెస్ నాయకులకు కాకుండా భూపాలపల్లి కాంగ్రెస్ ఇన్‌చార్జ్ గండ్ర సత్యనారాయణరావు వెంట వచ్చిన కొత్త వారికి సముచిత స్థానం కల్పించారని ఆవేదన వ్యక్తం చేశారు.

ఆశ వర్కర్ల డిమాండ్లను నెరవేర్చాలి



ఆశ కార్యకర్తలకు సంఘీభావం తెలుపుతున్న గండ్ర సత్యనారాయణ

చిట్యాల: ఆశ వర్కర్ల న్యాయమైన డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే నెరవేర్చాలని భూపాలపల్లి కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ గండ్ర సత్యనారాయణరావు, జిల్లా అధ్యక్షుడు అయిత ప్రకాశ్ రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఆశ వర్కర్లు చేస్తున్న నిరవధిక సమ్మెకు సంఘీభావం తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆశ కార్యకర్తలకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు గూట్ల తిరుపతి, నాయకులు మధువంశీకృష్ణ, దొడ్డి కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.